క్లుప్తంగా

హాస్పిటల్‌కు వెళ్లి పింఛన్ అందజేత


నగదు అందజేస్తున్న వలంటీర్ దుర్గాదేవి

ఇంకొల్లు (చినగంజాం): గుండె ఆపరేషన్ కోసం ఆసుపత్రికి చేరిన ఓ మహిళకు పింఛను అందించి ఓ గ్రామ వలంటీర్ తనలోని సేవా గుణాన్ని చాటుకుంది. మండలంలోని ఇడుపులపాడు గ్రామానికి చెందిన నాగబోయిన జయలక్ష్మి అనారోగ్యం కారణంగా చిలకలూరిపేటలోని కొమ్మినేని వీరశంకరరావు హాస్పిటల్‌లో వైద్యం కోసం చేరింది. ఆమెకు సోమవారం గుండెకు స్టంట్ వేయాలని డాక్టర్లు చెప్పడంతో ఆమె హాస్పిటల్ ఉండిపోయింది. సచివాలయం–2 వలంటీర్ కొనిదెన దుర్గాదేవి హాస్పిటల్‌కు వెళ్లి జయలక్ష్మికి పింఛను అందజేసింది.

ముగిసిన ప్రతిష్ట మహోత్సవం


ప్రతిష్ఠించిన పంచముఖ ఆంజనేయస్వామి

బల్లికురవ: మండలంలోని కొణిదెన గ్రామంలోని బ్రహ్మకుండం వద్ద శనివారం ఉదయం 10.42 గంటలకు పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కమనీయంగా కనులపండువగా జరిగింది. ప్రతిష్ఠాచార్యులు ఐనవోలు సీతారామాచార్యులు బృందంచే గురువారం యాగశాల ప్రవేశం, శుక్రవారం పంచముఖ ఆంజనేయస్వామికి జలాధి, క్షీరాధివాసం, గ్రామోత్సవం, శనివారం ప్రతిష్ఠా మహోత్సవాలను చేపట్టారు. గంగపాలెం, కొణిదెన గ్రామాల భక్తుల సహకారం సుమారు రూ. 4 లక్షలతో విగ్రహం ఏర్పాటుతో అన్నదానం ఏర్పాటు చేశారు. మూడు రోజులుగా జరుగుతున్న ఈ వేడుకలకు రెండు గ్రామాల్లో బంధుమిత్రుల రాకతో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది.

మానసిక దివ్యాంగులకు సాయం


నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్

చీరాల రూరల్: మానసిక దివ్యాంగులు ఎటువంటి పనులు చేసుకోలేరని.. వారికి చేయూత నివ్వడం ఎంతో సంతృప్తినిస్తుందని పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ పేర్కొన్నారు. పద్మ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విఠల్ నగర్‌లోని చైతన్య మనోవికాస కేంద్రంలోని 40 మంది మానసిక వికలాంగులకు రెండు బస్తాల బియ్యం, పది కేజీల కందిపప్పు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు ఎస్. వెంకన్న బాబు, ఎస్. మాధురి, వనమా జయకుమార్, శ్యామ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

రుణమేళా సద్వినియోగం చేసుకోవాలి

అద్దంకి: జగనన్న పాల వెల్లువలో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న రుణమేళా కార్యక్రమాన్ని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్థక శాఖ డీఏహెచ్‌వో హనుమంతరావు అన్నారు. మండలంలోని గోవాడ గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న పాలవెల్లువ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త గేదెల కొనుగోలు కోసం, ఉన్న గేదెలు మేత కొనుగోలు కోసం బ్యాంకుల నుంచి పాడి రైతులు రుణం పొందవచ్చన్నారు. ఆ రుణాన్ని కంతుల వారీగా పాలకేంద్రానికి పోసి చెల్లించే విధానంగా ఉంటుందని చెప్పారు. రుణం అవసరమైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ అర్జునరావు, డీసీఓ రామారావు, పీడీసీసీబీ సీఈవో ప్రసాదరావు, ఏడీ మోహనరావు పాల్గొన్నారు.

ఆదిత్య ఎల్–1 ప్రయోగాన్ని వీక్షించిన విద్యార్థులు


హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

చీరాల అర్బన్: శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఆదిత్య ఎల్–1 ప్రయోగాన్ని శనివారం పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు వీక్షించారు. సూర్యుడి నిగూఢ రహస్యాలను తెలుసుకునేందుకు వీలుగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆదిత్య ఎల్–1 మిషన్‌ను ప్రయోగించిందని ఇన్‌చార్జి హెచ్ఎం కె.రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రయోగం విజయవంతం కావడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సైన్స్ కో–ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, జె.రామాంజనేయులు, జి.బాలశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


చీరాలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ సునీత


పర్చూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆమంచి


వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కరణం వెంకటేష్

- ఘనంగా వైఎస్సార్ వర్ధంతి
- వాడవాడలా.. ఊరూరా నివాళులు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు

చీరాల/వేటపాలెం/చీరాల రూరల్/చీరాల అర్బన్/చీరాల టౌన్: దేశంలో ముందుచూపుతో ఎవరూ చేయలేని సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప దార్శనికుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరణం అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు, కేసీఆర్ ముఖ్యమంత్రులుగా అయినప్పటికీ వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తొలగించలేకపోయారన్నారు. అటువంటి గొప్ప పథకాలను ప్రజలకు అందించిన మహానేత వైఎస్సార్ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డినే రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా చూస్తారన్నారు. అలానే సురేష్ మహల్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నాయకులు పోతుల సురేష్, మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో చీరాలలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆర్ అండ్‌బీ అతిథి గృహం నుంచి గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కరణం వెంకటేష్ వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి నివాళులర్పించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ రాజశేఖరరెడ్డి కొన్ని తరాలకు గుర్తుండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని వెంకటేష్ అన్నారు. కార్యకర్తల జోలికి వస్తే ఎంతటి వారిపైనా ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. చీరాలలో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టవద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, చీమకుర్తి బాలకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి రొండా భరత్‌కుమార్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కాపూరి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కోండ్రు బాబ్జి, శిఖా సురేష్, ఆవుల అశోక్, బుర్ల మురళి, గోలి గంగాధర్, వాసిమళ్ల శ్రీను, వాసు, బండికళ్ల నరేష్, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, యాతం మేరిబాబు తదితరులు పాల్గొన్నారు.

☛ వేటపాలెంలో జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురం లోగల అనాథవృద్ధ శరణాలయంలో పందిళ్లపల్లికి చెందిన శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల అన్నదానం చేశారు. కార్యక్రమంలో బండ్ల బాబు, బట్ట సురేంద్ర, వాసు, రేణుక విజయ, రామలక్ష్మి, పద్మ, రాధ, రమదేవి, నాగమేని, సుబ్బరత్నం, వెంకటమ్మ, ప్రసన్న, రమణమ్మ పాల్గొన్నారు.

☛ దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురం లోగల అనాథ వృద్ధ శరణాలయంలో, హస్తినాపురంలో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర వైఎస్సార్ చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుత్తి విశ్వేశ్వరరావు, లేళ్ల హేమంతరావు, బుద్ధి శ్రీనివాస్‌రావు, అల్లాడ మంగప్రసాద్, సుబ్బారెడ్డి, పన్నెం మల్లి, బీరక సురేష్, దుర్గా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పాలన స్వర్ణయుగం..

చినగంజాం/యద్దనపూడి/కారంచేడు/మార్టూరు: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన స్వర్ణయుగం అని.. ఆయన బతికి ఉంటే రాష్ట్ర విభజన జరిగి ఉండేది కాదని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. పర్చూరులో నిర్వహించిన వైఎస్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహంతో పాటు రంగా, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం వైఎస్సార్ ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ, రైతులకు ఉచిత కరెంట్ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. వైఎస్సార్ వర్ధంతిని తెలుగు వారు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తోకల కృష్ణమోహన్, కోటా హరిప్రసాద్, ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, తులసి నాగమణి, గాదె సురేష్, జంగా అనిల్, మల్లా శ్రీనివాసరావు, ఆకుల హేమంత్, కురాకుల ఇస్సాక్, నూతలపాటి బలరాం, జూపూడి రోశయ్య, షేక్ గౌస్ బాషా, అడపా సుధాకరరెడ్డి, కొత్తపల్లి విష్ణు, కొల్లా శ్రీహరి, రామకృష్ణ, యామల సాంబయ్య, లంకా శివ, రాజ, చిన్న తదితరులు పాల్గొన్నారు. ఉప్పుటూరు సర్పంచ్ ఏ తిరుమలేశ్వరరావు, షేక్ ఖాజావలి, షేక్ కాలేషా, షేక్ కరిముల్లా, షేక్ ఇబ్రహీం, షేక్ గౌస్ బాష,షేక్ గాలిబ్ వైఎస్సార్ వర్ధంతిలో పాల్గొన్నారు.

☛ కారంచేడులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో స్వర్ణ గ్రామంలోని బ్యాంక్ సెంటర్, ఉత్తరబజారు, కొత్తూరు సెంటర్‌లలో ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిపూడిలో గ్రామ సర్పంచ్ నాదెండ్ల నాగరాజు, వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. తిమిడెదపాడులో పార్టీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, వైవీ పాలెంలో యర్రం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ భవనం పద్మావతి, మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్, ఉప్పరపాలెం, ఎస్సీ కాలనీల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైఎస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ పాపారావు, యార్లగడ్డ శ్రీకాంత్, దగ్గుబాడులో ముల్లా నూర్‌అహ్మద్, జరుబులవారిపాలెంలో మాదాసు కుమారి, రంగప్పనాయుడువారిపాలెంలో కొర్రపాటి అనీల్, వెంపరాల సుబ్బారాయుడు, షేక్ మీరయ్య, తేళ్ల చింపిరమ్మ, దుడ్డు మోషే, నూతలపాటి జోనేష్‌లు పాల్గొన్నారు. కుంకలమర్రులో మాజీ ఏఎంసీ చైర్మన్ శివరాంప్రసాద్, పోలినవారిపాలెంలో ఎంపీటీసీ పాలేటి వీరమ్మ, నార్ని మోహన్, చిట్టినేని శ్రీనివాసరావు, చెరుకూరి శ్రీనాథ్, పాలేటి తేజలు నివాళులర్పించారు. కొడవలివారిపాలెంలో సర్పంచ్ కొడాలి మోహన్‌కృష్ణ, కేశవరప్పాడులో గోగినేని సతీష్, వేమూరి మాధవి, నాయుడువారిపాలెంలో సర్పంచ్ గుమ్మడి సీతామహాలక్ష్మి, మోహన్‌రావులు పాల్గొన్నారు.

☛ యద్దనపూడి మండలంలో జాగర్లమూడి, పూనూరు, యనమదల గ్రామాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి వైఎస్సార్ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో తమ్మలూరి కోటయ్య, జాను, సర్పంచ్ రాయి పృథ్వీరాజ్, మార్నెళ్ల శ్రీధర్, పూనూరులో సర్పంచ్ మేక సుధాకర్, గన్నవరంలో జేసీఎస్ డీ వేణు, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్, చిమటవారిపాలెంలో సర్పంచ్ జీ వెంకాయమ్మ, మాజీ ఎంపీపీ సభ్యుడు ముప్పాల రాంబాబు, జీ వాసుబాబు, యద్దనపూడిలో రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో సర్పంచ్ వీ రేణుక బాలకోటేశ్వరరావు అన్నదానం చేశారు. సూరవరపుపల్లి సర్పంచ్ ఎస్ వెంకటప్పయ్య, శ్యామలవారిపాలెం సర్పంచ్ జీ రామబ్రహ్మారెడ్డి, జాగర్లమూడిలో జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, సర్పంచ్ ఎమ్మెలేమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు.

☛ చినగంజాం రైల్వేస్టేషన్ సెంటర్ వద్ద మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ అక్కల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాంబాబు, కే రామకృష్ణారెడ్డి, పోలిరెడ్డి,హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్ నందు ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పాదర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో, రాజుబంగారు పాలెం సచివాలయం వద్ద కన్వీనర్ కుక్కల వెంకట రమణారెడ్డి, సర్పంచ్ దేవరకొండ భూలక్ష్మి, శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ కన్వీనర్ వీవీఆర్ ప్రసాద్, నాయకులు రాజు శ్రీనివాసరెడ్డి, పోతురాజురెడ్డి, బక్కా వెంకటరెడ్డి, రంగారెడ్డి, బసవయ్య, మీసాల జాలిరెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

☛ మార్టూరు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి స్థానిక నాయకులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొనిదెన రోడ్డు లోగల వెంకయ్య వెల్ఫేర్ ఆశ్రమంలో పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అన్నదానం చేశారు.

☛ ఇంకొల్లులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో స్థానిక బొమ్మల సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగండ్ల, ఇడుపులపాడు, భీమవరం, గంగవరం, తాటిపర్తి వారిపాలెం, పావులూరు, నక్కలపాలెం ,సూదివారిపాలెం, పూసపాడు, హనుమోజీపాలెం, గొల్లపాలెం, కొణికి, కట్టావారిపాలెం, అంకిరెడ్డి పాలెం, సుబ్బారెడ్డి పాలెం తదితర గ్రామాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ధనుంజయరాజు, చిన్ని పూర్ణారావు, బాబుల్లా, ఉస్మాన్, మస్తాన్‌వలి, హనుమంతరావు, పేరయ్య, లతీఫ్, షేక్ సుభాని, పాటిబండ్ల గోపి, షమీం, ప్రసంగి, బ్రహ్మయ్య, శంషుద్దీన్, ఖాసీం, నాని, మంగయ్య, రజినీ కాంత్, సుభాని, సలీం, సునీల్, మాలిక్, ఇతర నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్‌కు నివాళులర్పించిన రామనాథంబాబు..

మాజీ డీసీఎంఎస్ చైర్మన్, పర్చూరు నియోజకవర్గ మాజీ కన్వీనర్ రావి రామనాథంబాబు అడుసుమల్లి గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రావి పద్మావతి, పర్చూరు ఎంపీపీ మేకా ఆనందకుమారి, రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ యద్దనపూడి హరిప్రసాద్, సుబ్బారావు, ఎంపీటీసీ అడ్డగడ వెంకటేశ్వర్లు, ఎం జగన్నాథం, కొండ్రు పవన్, సొసైటీ ప్రెసిడెంట్ యార్లగడ్డ వెంకన్న, రావి రవి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మరువలేని మహనీయుడు వైఎస్సార్..

అద్దంకి/మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ/అద్దంకి రూరల్: ప్రజారంజక పాలన అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మహనీయుడని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు బంగ్లారోడ్, పాతబస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ వైఎస్సార్ తన పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, అద్దంకి పురపాలక సంఘ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు పద్మేష్, అనంతలక్ష్మి, కాకాని రాధాకృష్ణమూర్తి, పూనూరి నరేంద్ర, సోని, జువ్విరాము, కౌన్సిలర్‌లు, మండల, గ్రామ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

☛ కొరిశపాడు, మేదరమెట్లలో సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్‌నెట్‌చైర్మన్ కృష్ణచైతన్య పాల్గొని సెంటరులోని వైఎస్సార్ విగ్రహానికి, పార్టీ కార్యాలయం వద్ద గల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొరిశపాడు, బొడ్డువానిపాలెం, రావినూతల, కృష్ణంరాజువారిపాలెం, పీ.గుడిపాడు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

☛ జే.పంగులూరు ఎంపీపీ తేళ్ల నాగమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బూదవాడలో ఉపసర్పంచ్ గాదే బ్రహ్మారెడ్డి, పంగులూరులో మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకట సుబ్బారావుల ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

☛ బల్లికురవ మండలం నక్కబొక్కలపాడులో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ గ్రామ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య, మాజీ సర్పంచ్ బండి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ జే. నాగయ్య, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు షేక్ శ్రీనువలి బండి గంగాప్రసాద్, డీ. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఉప్పుమాగులూరు కొప్పర పాలెం, వల్లాపల్లి, కొప్పరపాడు, కూకట్లపల్లి, కొత్తూరు, వెలమవారిపాలెం, చెన్నుపల్లి, మల్లాయపాలెం, కొణిదెన గ్రామాల్లో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


ఉప్పుటూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


జాగర్లమూడిలో నివాళులర్పిస్తున్న జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి అమ్మిరెడ్డి


అడుసుమల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామనాథంబాబు


చీరాల పట్టణంలో ర్యాలీగా వస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న సురేంద్ర


కారంచేడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


స్వర్ణలో మాట్లాడుతున్న ఎంపీపీ వాసుబాబు


ఇంకొల్లులో అన్నదానం చేస్తున్న నాయకులు


మార్టూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


చినగంజాం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


నక్కబొక్కలపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ, సర్పంచ్


వేటపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ, మహిళలు


బూదవాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బ్రహ్మారెడ్డి


మేదరమెట్లలో నివాళులర్పిస్తున్న చైతన్య, అభిమానులు

అవ్వాతాతలకు అండగా సీఎం జగన్


నూతన పింఛన్లు అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల టౌన్: అవ్వాతాతలకు అండగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొనారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరు అయినా 270 పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో చీరాల ఎంపీడీ నేతాజీ, కార్పొరేషన్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు, ఆర్బీకే చైర్మన్ రమణారెడ్డి, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: విద్యార్థులు చిన్నతనం నుంచే చదువులతో పాటు చిత్రకళల్లో రాణించాలని నియోజకవర్గం ఇన్‌చార్జి వెంకటేష్ సూచించారు. శనివారం స్థానిక మండలం పరిషత్ (ఓఆర్ఎస్) ప్రాథమిక పాఠశాల్లో శారద చంద్ర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో బొమ్మల గీయడం ఎలా బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ట్ బార్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఎంఈవో జీవీ సుబ్బయ్య, హెచ్ఎం నిరూప మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, నాయుడు మస్తాన్‌రెడ్డి, నాగార్జున, ఎస్ఎం షరీఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

పర్చూరు (చినగంజాం): అసంఘటిత కార్మికులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధి పొందేందుకు కార్మికశాఖ ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం శుభవాణి అన్నారు. హైకోర్టు ఆదేశాలు ప్రకారం వివిధ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు నల్సావారి పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులందరూ రూ.6 కట్టి నమోదు చేయించుకోవాలని, ఏడాది తర్వాత తప్పనిసరిగా మెంబర్‌షిప్‌ను రెన్యువల్ చేయించుకోవాలని తెలియజేశారు. అర్హత వయస్సు 16–59 సంవత్సరాల వరకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు అర్హత పొందాలంటే ఈ–శ్రమ్ కార్డుకు తప్పని సరిగా నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పర్చూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆర్ అబ్రహం , అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

చీరాల రూరల్: రైలు అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి నుంచి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్సై సీహెచ్. కొండయ్య శనివారం తెలిపారు. చీరాల రైల్వే స్టేషన్ దక్షిణం వైపున రైల్వే పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న ఈపురుపాలేనికి చెందిన చేపూరి రాఘవేంద్రరావును తనిఖీలు చేయగా అతని వద్ద 20 మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేసినట్లు చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరలకు సేకరించి వాటిని వాటిని రైళ్లలో తరలించి ఈపురుపాలెం ప్రాంతంలో వాటిని అధిక ధరలకు విక్రయిస్తుంటాడని ఎస్సై తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.